

# దెయ్యం మేలు

ఎస్. వి. ఎస్. ద్వారకానాథ్

నమ్మకం ఉన్నా లేకపోయినా, దెబ్బకు ఝడిసినా లేకపోయినా దెయ్యానికి భయపడని వారు అరుదు. విషమ కాలంలో వచ్చి దైవం వలె ఆదుకొనే దెయ్యాలు ఉంటాయంటే మాత్రం—ఏమో, నమ్మలేము, మరి!

---

**ఇది** కథ కాదు. నాకు కథలు వ్రాయడం చేతకాదు. అవాస్తవిక విషయం అంతకంటె కాదు. అబద్ధం చెప్పడమంటే నాకు తలనొప్పి, చికాకూను. మరి ఏమంటారా, విషమకాలంలో దైవంవలె వచ్చి నన్ను ఆదుకున్న ఒకానొక దెయ్యం గురించి కృతజ్ఞతాపూర్వకంగా వ్రాస్తున్న రెండు ముక్కలు మాత్రమే. నిజానికి, ఆ దెయ్యమే వచ్చి సహాయం చెయ్యకపోతే, నాకు ఈ కంపెనీ ఉద్యోగం దొరికేది కాదు. నా గతి ఏమై ఉండేదో!

రెండేళ్ళ క్రితం గణితశాస్త్రం ప్రధాన విషయంగా నేను విశ్వవిద్యాలయంవారి పట్టం



## పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదిన్నీ, నీ సరియైన చర్యను గురించిన్నీ నీవు తెలుసుకొన గోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన నీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.


జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని నీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగు వానిని గురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు.—1—25 లకు మాత్రము వి. పి. గా పంపగలము వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయవిధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంప బడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయ బడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AW) Jullundur City**



# క్రొత్త పెద్ద డబ్బా
# కాల్గేట్ బేబీ పౌడరు

ఎక్కువ పౌడరు...
ఎక్కువ పొదుపు...
సులభంగా పెట్టగల
క్రొత్త మూత!




పసిపాప యొక్క
లేత చర్మమునకు
ఉపశమనము కలిగించును!


# దెయ్యం మేలు

పుచ్చుకున్నాను. ఆ పైన చదువు సాగించడానికి నాకు ఆర్థికస్తోమతు లేకపోయింది. ఏదైనా చిన్న ఉద్యోగం చూసుకుని జీవితం ప్రారంభించమనీ, అంతకంటె తా నింకేమీ చెయ్యలేననీ మా నాన్న విచారం వెలిబుచ్చాడు. పాపం, నాకోసం ఆయన చెయ్యగలిగినదంతా చేశాడు. పిండికంటె పెద్ద రొట్టెను ఎవరు మాత్రం చెయ్యగలరు? పోతే, నేను మాత్రం చెయ్యగలిగిన దేముంది గనుక?

మెల్లిగా ఉద్యోగంకోసం ప్రయత్నం మొదలు పెట్టాను. లాభం లేకపోయింది. గట్టిగా ప్రయత్నం చేశాను. అసలే లాభం లేకపోయింది. నా ప్రయత్నం తీవ్రతరమవుతున్న కొద్దీ ఏదైనా ఉద్యోగం దొరికే అవకాశం మరింత సన్న గిల్లుతూ వచ్చింది. దాదాపు యీ రెండు సంవత్సరాలలోనూ—నా అర్హతల దృష్ట్యా—నేను దరఖాస్తు పెట్టని ఉద్యోగమంటూ లేదు. కొన్ని సందర్భాలలో నా దరఖాస్తుల అజాపజా కూడ తెలియకుండా పోయింది. మరికొన్ని సందర్భాలలో—చాలా తక్కువే అనుకోండి—ఇంటర్వ్యూ సాధించగలిగాను. అయినా ఫలిత మొక్కటే. నా దురదృష్ట మనుకుంటాను, వెంట్రుక వాసిలో తప్పిపోతూ ఉండేవాణ్ణి.

ఒకసారి నాకు ప్రభుత్వ యాజమాన్యాన నడుస్తున్న జనపనార మిల్లులో గుమస్తా పనికి ఇంటర్వ్యూ వచ్చింది. దాదాపు అన్ని ప్రశ్నలకూ సంతృప్తికరంగా సమాధానమిచ్చాను. ఇక వచ్చేస్తా ననగా నన్నొక ప్రశ్న వేశారు. 'కాళిదాసు శాకుంతలం వ్రాయడానికి ఐదు బలమైన కారణాలు' చెప్పమన్నారు. అంతే. నా అదృష్టం తిరిగి పోయింది. కనీసం రెండు బలహీనమైన కారణాలు చెప్పగలిగినా నా కా ఉద్యోగం తాత్కాలికంగా వచ్చేదేమో! ఇంకొకసారి ఒక పెద్ద రొట్టెల కంపెనీలో బిల్లులు వ్రాసే ఉద్యోగానికి పిలిచారు. చాలా పెద్ద కంపెనీ. చేతితో పిండిని ముట్టకుండా రొట్టెలు చెయ్యడం వాళ్ళ ప్రత్యేకత. ఓం ప్రథమంగా నన్ను 'మంగోలియా భాషకి వర్ణ క్రమా లెన్ని?' అని అడిగారు. నా అజ్ఞానాన్ని, దురదృష్టాన్ని తిట్టుకుంటూ బయటకు వచ్చేశాను. వేరొకసారి—ఏ ఉద్యోగమో యిప్పుడు గుర్తు రావడంలేదు—తెల్లకాకుల పుట్టుపూర్వోత్తరాలు సంగ్రహంగా చెప్పమన్నారు. ఇలా నా అనుభవాలను చెప్పుకుపోతే ఒక చిన్న గ్రంథం అయే ప్రమాదముంది. వీటితో అనవసరంగా మిమ్మల్ని విసిగించడం నా కిష్టంలేదు. మొత్తానికి చెప్పవచ్చేదేమంటే, నా పరిస్థితిలో మార్పేమీ రాలేదు.

అయినా నేను నిరాశ చెందలేదు. ఎప్పటికైనా అదృష్టం కలిసి రాదా, ఎప్పటికైనా ఏదో ఇంటర్వ్యూలో నెగ్గలేకపోతానా అన్న ఆశ నాకు ఉండేది—ఎప్పటికైనా లాటరీలో లక్షలు సంపా

దించలేకపోతానా అన్న ఆశ మా నాన్నకు ఉన్నట్లే! అంతే కాదు. నావలె ఉద్యోగార్థం కాలుకాలిన పిల్లిలా తిరిగే అసంఖ్యాకమైన అన్వేషకుల దీన పరిస్థితి కూడా నాకు కొంత ఓదార్పుగా ఉండేది. వాళ్ళలో నేనూ ఒకణ్ణి. కానీ, ఏదో ఒకనాటికి నా అదృష్టం ఫలించకపోదు! నాకూ ఒక ఉద్యోగం దొరుకుతుంది!

అలాగని అదృష్టంమీద భారంవేసి నేను గోళ్ళు గిల్లుకుంటూ కూర్చోలేదు. నాకు ఒక విధంగా కావలసిన పెద్దమనిషి ఒకాయన యీ విషయంలో సలహా ఇస్తూ, ఇలా అన్నాడు: "చూడు, సుబ్బారావూ! ఇంటర్వ్యూ అంటే మజాకా అనుకోకు. నీ అదృష్టం బాగుండీ, ఏదో ఒకటి రెండు తేలిక ప్రశ్నలతో బయటపడుతావు. లేదూ, నీ మారుమూల యక్ష ప్రశ్నలతోనో నిన్ను చంపుతారు. నన్నడిగితే, దైవ సృష్టిలో అల్పమైన పదార్థం ఏమీ లేనట్లే, ఇంటర్వ్యూలు సంబంధించినంతవరకూ అముఖ్యమైన విషయం, అడగకూడని విషయం అంటూ లేదు. టెన్నిస్ కోర్టు చుట్టు కొలతలు, ఆ ఆట స్కోరుని లెక్కించే విధానం తెలియని కారణంగా ఉద్యోగం సంపాదించలేక పోయిన ఒకరిద్దరు తెలుగు పండితులు నాకు తెలుసు! అందుచేత నీకు చేతనైనంతలో అన్ని విషయాలు గురించీ తెలిసికొని సర్వజ్ఞుడవు కావడానికి ప్రయత్నించు. నీకు జయం కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను."

ఆయన సలహా దివ్యంగా తోచింది. అంతకంటె వేరే మార్గమేమీ నాకు కనిపించలేదు. ఆ క్షణంనుంచి చేతి కందిన ప్రతి పుస్తకాన్నీ—ప్రతి విషయం మీదా—మినుగులేకుండా చదవడం మొదలుపెట్టాను. వార్తా పత్రికల మాట సరేసరి. నా దృష్టిలో అవసరమని పించిన కొన్ని పుస్తకాలను కొన్నాను కూడా. ఈ విధంగా ఎన్నో విషయాలను గురించి తెలుసుకొన్నాను. మచ్చుకు నేను చదివిన పుస్తకాల్లో కొన్నింటి పేర్లు చెబుతున్నాను:—ఇవి మీకు తెలుసా?; మీరు తెలుసుకోవలసిన విషయాలు; మీకు తెలియని విషయాలు; సర్వసంగ్రహ విజ్ఞానం; చరిత్ర కెక్కని నిగూఢ సత్యాలు; మనుష్యా, నేనూ, మనమూ; చింపాంజీ తెలివితేటలు; ఆటవికుల ప్రేమ జీవితం; అన్న మెందుకు తినాలి?; వారం రోజుల్లో కవిత్వం వ్రాయడ మెలాగ?; కోతులకు తోకలు అవసరమా? అంతటితో నేను ఆగలేదు. నేను తెలుసుకున్న విషయాలను—చదివినవీ, విన్నవీ; అవసరమైనవీ, అనవసరమైనవీ—క్రోడీకరించి ఒక బృహద్గ్రంథాన్ని తయారుచేశాను. బహుశా నా పుస్తకంలో లేని సమాచార మంటూ ఏమీ లేదనుకుంటాను. గాలి పతనంనుంచి మహా సామ్రాజ్యాల పతనంవరకూ, తోటకూరకాడ నుంచి కాలేజీ బుట్టవరకూ, గుండుసూది మొదలు రైలు యింజనువరకూ—ఒక్క మాటలో, భువినుంచి దివివరకూ గల త్రికాలాత్మకమైన సమస్త చరాచర, గోచరాగోచర పదార్థాలను అందులో పొందుపరిచాను. వీలు చిక్కినప్పుడల్లా యీ గ్రంథాన్ని పారాయణ చేస్తూ వచ్చాను. అంతేకాకుండా ఇంటర్వ్యూలకు వెళ్ళివచ్చిన యితర అభ్యర్థుల అనుభవాలను కూడా వీలైనంతలో గ్రహిస్తూ వచ్చాను. ఈ విధంగా నేను బహు ప్రయాసపడి ఇంటర్వ్యూలకు కావలసిన పరిజ్ఞానాన్ని దాదాపు ఆయత్తం చేసుకున్నాను.

ఇలా ఉండగా గుమస్తాగిరికి ఇంటర్వ్యూకు రమ్మని ఈమధ్యనే నాకు ఒక కంపెనీనుండి ఆహ్వానం వచ్చింది. నేను ఎగిరి గంతువేశాను. మా నాన్నతో చెప్పి కొంత డబ్బు, రెండు జతల బట్టలు, అప్పైన నా పుస్తక సంచయాన్ని తీసుకుని బయలుదేరి వెళ్ళాను. అదృష్టవశాత్తూ మా మేనత్తగారి ఊరుకూడా అదే కావడంవల్ల నాకు తిండికి, వసతికి ఇబ్బంది లేకపోయింది. మా మేనత్త సాదరంగా నన్ను ఆహ్వానించింది—నేనంటే ఆమెకు తగని అభిమానం!

ఆ మర్నాడే ఉదయం ఎనిమిది గంటలకు నాకు ఇంటర్వ్యూ. అందువల్ల కొంచెం కూడా కాలం వృథా పుచ్చదలచుకోలేదు, నేను. ప్రతిక్షణం అమూల్యం. ప్రత్యేకంగా నాకోసం ఏర్పాటుచేసిన ఒక చిన్న గదిలో కూర్చుని, నేను తెచ్చుకున్న పుస్తకాలలోని అంశాలను అమూలాగ్రం వల్లె వేయడం ప్రారంభించాను. మధ్యాహ్నం భోజనానికి కాబోలు ఒకసారి లేచాను. అంతే. తిరిగి నేను నా పుస్తక ప్రపంచంలో మునిగిపోయాను. అలా ఎంతసేపు కూర్చున్నానో నాకే తెలీదు. ఇంతలో మా మేనత్త వచ్చి, "నాయనా! ప్రొద్దుటనుంచి చూస్తున్నాను నువ్వు, నీ చదువూను! ఉద్యోగం పీడపాయెను గాని ఇక భోజనానికి లే!" అని హెచ్చరించింది. తలఎత్తి చూద్దును గదా విద్యుద్దీపం వెలుగుతూంది. అప్పుడే గడియారం ఎనిమిదిన్నర కొట్టింది. కొయ్యబారిన శరీరాన్ని మెల్లిగా సడలించి, ఒక క్రమానికి లేచి వెళ్ళి, ఇతర కృత్యాల్ని నిర్వర్తించుకుని, నేను భోజనానికి కూర్చున్నాను. అన్నం తిని ఇవతలకు వచ్చి చల్లగాలికి వరండాలో కూర్చున్నాను. ప్రొద్దుటనుంచి క్షణం తీరిక లేకుండా పుస్తకాల్ని మారుతూ కూర్చున్నానేమో నా బుర్ర కాస్త మందంగా తయారైంది. శరీరమంతా భారంగా ఉంది. ఏమి చెయ్యడానికీ తోచలేదు. హఠాత్తుగా నా కొక ఆలోచన కలిగింది. మా అత్తతో చెప్పకుండా రెండో ఆట సినిమాకు బయలుదేరి వెళ్ళాను.

సినిమాచూస్తున్న మూడు గంటలు హాయిగా, హుషారుగా గడిచిపోయాయి. మధ్యలో అప్పుడప్పుడు ప్రేక్షకులం నవ్వలేక పొట్టలు చెక్కలయి చచ్చాం! చిత్రం హాస్యభరితంగా ఉండి నాకు మనస్సు తేలికపడింది. ఆట పూర్తి కాగానే కథను, ముఖ్యంగా కథా నాయికను తలచుకుంటూ, ఆమె పాడిన ఒకటి రెండు పాటల

(తరువాయి 49వ పేజీలో)


డాక్టర్ వృత్తి చేయండి!



ఇంటిలో విరామంగా కూర్చొని ఉండేప్పుడు పోస్టల్ ట్యూషన్ద్వారా, హోమియోపతి చదువుకొని, గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజి ద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము.

వివరములకు వెంటనే వ్రాయండి:

INDIAN HOMOEOPATHIC COLLEGE (A.W.P.) JULLUNDUR CITY

35సం. పైబడిన
స్త్రీ పురుషులకువర ప్రసాదము


35 సం. పైబడిన స్త్రీ పురుషులు మూత్రాశయపు వ్యాధులతో నిర్వీర్యులై దౌర్బల్యముతోనుందురు. వెన్నుపోటు, కీళ్ళనొప్పులు, బాధతోకూడిన మూత్రవిసర్జన, రాత్రి లేక పగలు తరచుగా మూత్రము విడుదల, కాళ్ళ నొప్పులు, నిద్రలేకుండుట, బలహీనత మొదలగు లక్షణములకు మూత్రాశయపు వ్యాధులే కారణముకావచ్చును. చలి, జ్వరము గూడా తరచుగా ఆపాదించవచ్చును. 30 సం. నుంచి యీ మూత్రాశయపు వ్యాధులకు వేలకొలది రోగులు సిస్టెక్స్ (CYSTEX)ను వాడుచున్నారు. నేడే సిస్టెక్స్ (CYSTEX)ను మీ కెమిస్టు వద్ద కొనండి. ఇది శీఘ్రముగా గుణమునిచ్చును. తప్పక తృప్తినివ్వగలదు. పూర్తిగా స్వస్థత చేకూరనిచో వైద్యుని సంప్రదించండి.

'ఫిలింస్టార్'

తోలుమడమల

నైలాన్ ప్లాస్టిక్ చెప్పులు

స్త్రీలకు, కళాశాల విద్యార్థులకు రమణీయమైన నమూనా



కొలతలు పంపండి. జత రూ. 5—75 న. పై. పోస్టేజి రూ.1-50న.పై అదనం. రెండు జతలు కొంటే పోస్టేజి ఉచితం.

ఇష్టంలేకపోతే డబ్బు వాపస్.

స్టాకిస్టులు కావాలి:

అలంకార్ బ్రదర్సు.

గాంధీబాగ్, నాగపూర్—2.

# దెయ్యం మేలు

(11వ పేజీ తరువాయి)

వరసలను కూనిరాగం తీస్తూ ఇంటిదారి పట్టాను.

దారిలో చిత్రమైన, అతి ముఖ్యమైన సంఘటన ఒకటి జరిగింది. మా మేనత్తగారి ఇల్లు ఊరికి కొంచెం దూరమే అనాలి. కాలవ దిగువగా కంకర రోడ్డు దిగి కొంచెం దూరం వెళ్ళగానే చెట్ల తోపు ఒకటి వస్తుంది. నేను ఆ తోపుగుండా వెళ్ళాలి. సహజంగా నేను ధైర్యస్థుడినే మరి. కానీ ఆ తోపు దగ్గరికి వచ్చేసరికి ఎందుకో నాకు భీతి కలిగింది. ఒక్క క్షణం సందేహించాను. ఆ ప్రాంతమంతా నిర్మానుష్యంగా ఉంది. భయ మేమిటిలే అని మొండి కెత్తి ముందుకు నడిచాను. చెట్ల సందుల గుండా క్రింద పడుతున్న పున్నమినాటి వెన్నెల పుంజాలు చీకటి ముద్దలతో పెనవైచుకుని ఆ ప్రదేశమంతా చీకిరి బీకిరిగా ఉంది. గాలికి రాలిన ఎండుటాకులు కుప్పలు కుప్పలుగా ఉన్నాయి. ఎందుకో తల పైకెత్తి చూశాను. అంతే. ఇక నాకు ముందుకు అడుగు పడలేదు. ఎదురుగా ఒక పెద్ద మర్రిచెట్టు ఊడలు విరగబోసుకుని ఉంది. ఆ చెట్టు కొమ్మలలో ఏదో తెల్లని పదార్థం గోళాకారంలో గిరగిర తిరుగుతూ కనిపించింది. నేను చూస్తుండగానే ఆ శ్వేతగోళం పైకి లేచి ఒక ఊడ ఆధారంగా జారుతూ వచ్చి దబ్బుమని క్రిందపడింది. పడి, పైకెగసి లేచి పొగవలె కమ్ముకుని క్రమంగా సన్నగిల్ల నారంభించింది. నేను కొయ్యబారి చూస్తుండగా క్రమంగా ఆ పొగ స్థానంలో ఒక వికారాకారం వచ్చి నిలుచుంది. వెనకకు తిరిగిన చేతులూ, కాళ్ళూ, పీచురేగిన ఆ జుట్టూ చూడగానే నా నాలుక పిడచ కట్టుకుపోయింది. మరుక్షణంలో ఆ దెయ్యం నావైపు రా నారంభించింది. దాని కాళ్ళు నేలకు తగలడంలేదు; దాదాపు ఒక అడుగు భూమికి పైగా నిలిచి చేతులు బారజాపి అది నడుస్తూ వచ్చింది. వచ్చి కొయ్యనై నిలుచున్న నన్ను భుజంమీద తట్టి కుదిపింది. నా పని అయిపోయింది అనుకున్నాను. కానీ, చిత్రం!

ఆ స్పర్శ అమృతమయంగా తోచింది. నా భయమంతా పోయింది. నాకు స్వస్థత కలిగింది. 'అయ్యో! దెయ్యాన్ని చూసి అనవసరంగా జడుసుకున్నానే!' అని నొచ్చుకున్నాను. దెయ్యాలను గురించి అప్పటివరకూ నాకున్న దురభిప్రాయాలకు నేను అమితంగా సిగ్గు పడ్డాను. పుస్తకాలలో కూడా అలాగే వ్రాశారు మరి. నా తల నిమురుతూ దెయ్యం, "మరేం ఫరవాలేదు. భయపడకు" అంది. నా కేం భయం!

"అది సరేగాని నువ్వెవరు? ఎందుకు నాకు ధైర్యం చెబుతున్నావు?" అని అడిగాను దెయ్యం చేతినుండి నా తలను తప్పిస్తూ.

దెయ్యం మెల్లిగా నవ్వింది. "నా సంగతి సరే గాని, సుబ్బారావూ! రేపు నీకు ఇంటర్వ్యూ కదూ?" అని అడిగింది. అరె! నా చెవులను నేనే నమ్మలేకపోయాను.

"చిత్రంగా ఉందే! నా పేరూ, అదీ తెలుసన్న మాట నీకు?" అన్నాను ఆశ్చర్యంగా.

"అంతే కాదు. రేపు నిన్ను ఇంటర్వ్యూలో ఒకే ఒక ప్రశ్న అడుగుతారు. ఆ ప్రశ్న ఏమిటో గూడా నాకు తెలుసు" అంది దెయ్యం మెల్లిగా ఒక్కొక్క మాటనే ఒత్తి పలుకుతూ.


నేను ఎగిరి గంతువేశాను. దెయ్యం రెండు చేతులూ వెనకకు తిరిగి ఉన్నాయి. సవ్యంగా ఉండేందుకు నేను దెయ్యం వెనకనే వెళ్ళి, చేతులు రెండూ ప్రాధేయపూర్వకంగా పుచ్చుకున్నాను. "నీకు ఎంతైనా ఋణపడి ఉంటాను. ఆ ప్రశ్న ఏమిటో చెబుదూ, నీకు పుణ్యం ఉంటుంది. నీ పేరు నిత్యం అన్నం తినేటప్పుడు తలచుకుంటాను" అన్నాను జాలిగా. మెల్లిగా నా పట్టు విడిపించుకుని దెయ్యం నవ్వుతూ, "నా పేరా? హుఁ! దెయ్యానికి పేరేమిటోయ్, సుబ్బారావ్! ఎవరైనా వింటే నవ్వుతారు!" అంది.

"పోనీ పెనకటి జన్మలో నీ పేరు...." ఇంకా నేను పూర్తి చేయలేదు, దెయ్యం అందుకుంది: "అయ్యో రాత! పెనకటి జన్మా! నా పేరూ! తలుచుకుంటే దుఃఖం వస్తుంది. అయినా అడిగావు కాబట్టి చెబుతాను...." ఒక్క క్షణం దెయ్యం ఆగింది. ఆ నిశ్శబ్దంలో ఎండుటాకులు గాలికి గలగల మన్నాయి. "దెయ్యాన్ని కాక పూర్వం నేనూ నీలాగే ఒక మనిషిని. నీలాగే విద్యాబుద్ధులు కలవాణ్ణి. కానీ పై చదువులకు పోలేక ఉద్యోగంకోసం ప్రయత్నం మొదలు పెట్టాను. ఎంతగా ప్రయత్నించానో చెప్పలేను. తిరిగి తిరిగి విసుగెత్తిపోయాను. అబ్బ! తలచుకుంటే యిప్పటికీ నాకు నిరాశ కలుగుతుంది. చివరికి విసిగి వేసారి ఈ మర్రిచెట్టు కడాపటికొమ్మ మీదనుంచి క్రిందపడి ఆత్మహత్య చేసుకున్నాను. ఆ దుశ్చర్య సర్యవసానమే యీ నా అవతారం! ఆత్మహత్య పాప పరిహారార్థం నేను యిప్పటికి అర్హులైన తొంభై తొమ్మిది మందికి చేతనైనంత ఉపకారం చేశాను. నీకు కూడా సహాయం చేశానా, యింక నాకు విముక్తి కలుగుతుంది. అయితే ఒక్క విషయం. నా గురించి స్థూలంగా చెప్పాను కదా, యిక నా పేరు మాత్రం అడగకు. నాకు చెప్పాలని లేదు" అంది.

"పోనీలే. నీ కిష్టం లేకపోతే బలవంతం చెయ్యను. ఇంతకీ నన్ను అడిగే ప్రశ్న ఏమిటో చెప్పావు కాదు" అన్నాను కుతూహలంగా.

దెయ్యం గాఢంగా నవ్వింది. "నీ తొందర నీది! కంగారులేక జాగ్రత్తగా విను. రేపు ఇంటర్వ్యూలో నిన్ను అధికారి ఒకే ఒక ప్రశ్న వేస్తాడు. ఆ ప్రశ్న యిది—" నేను చెవులు రిక్కించాను. "జాగ్రత్తగా విను, సుబ్బారావూ! ఇంతవరకు కృత్రిమ ఎరువులకు, కల్తీలకు అతీతంగా ఉన్న ఆహార పదార్థం పేరు చెప్పగలవా?" నేను గబ


హెడన్సా





మూలవ్యాధుల నుండి త్వరితగతిని నిరపాయముగ నివారణ కలిగిస్తుంది

హెడన్సా లో స్పర్శజ్ఞానము పోగొట్టు మందులేవి లేవు—బట్టలకు మరకకాదు.

DZ-1285 TG

ఉచితము



మా 'బాల్‌కళాఫ్' మానె నం. 999 క్రమంతప్పకుండా వాడితే వెంట్రుకలు నల్లగా వుండును. వెంట్రుకలను పెంచి బట్టతలపోగొట్టి మెదడుకు, కండ్లకు చల్లదనము కలిగించును. ధర సీసా రు. 2—50 పోస్టేజి రు. 1—50. పూర్తికోర్సు 3 సీసాలు ధర రూ. 6—75. ఈ నూనెను వ్యాప్తి పరిచేందుకు ఒక అందమైన బొమ్మల రిస్టువాచి, ఒక మ్యాగోల్డు వుంగరం ఒక్కొక్క సీసాలో ఉచితంగా ఇవ్వబడును. 3 సీసాలు కొంటే 4 రిస్టువాచీలు (బొమ్మని) 4 ఉంగరాలు ఉచితం.

AMERICAN TRADING AGENCY, (T-9), AMRITSAR.

గని ఆలోచించడం మొదలుపెట్టాను. దెయ్యం నా భుజంమీద తట్టి, "చెప్పగలవా?" అని ప్రశ్నించింది. నేను, "ఉండు. తొందరపెట్టకు. ఆలోచించనీ" అన్నాను. ఒకటి, రెండు, మూడు, క్రమంగా ఐదు నిమిషాలు గడిచాయి. కాని నాకు సమాధానం దొరకలేదు. దెయ్యం నన్ను రెండు చేతులతో గట్టిగా కుదుపుతూ, "ఇంతసేపా!" అంది. "ఉష్! ఒక్క నిమిషం. అయినా నువ్వు ఇంటర్వ్యూ ఆఫీసరుని కాదుగదా" అన్నాను నవ్వుతూ. దెయ్యం ఫక్కుమని నవ్వింది. "సరే" అంది.

గబగబా మనస్సులో నేను చదివిన పుస్తకాల్ని తిరగవేశాను. ఈ విషయం ఎక్కడా చదివినట్టు గుర్తులేదు. అయినా తెలీక అడుగుతాను, కల్తీ లేని పదార్థ మేముంది చెప్మా! ప్రతి దాంట్లోనూ కల్తీయే! ప్రతిదీ కృత్రిమ ఎరువుమీద పండినదే! ఆలోచించాను. పాలు, నూనె, నెయ్యి, వరి, గోధుమ, చోళ్ళు—ఛస్, ఏమిటి సహజంగా ఉన్నాయి? ఒక దానికీ పూర్వపు రుచి, సని లేవు. పోనీ ధరలు చూద్దామా అంటే ఆకాశాన్ని అంటు కుంటున్నాయి. కల్తీ నిషేధ చట్టాలు ఉండనే ఉన్నాయి. అయినా అడ్డమైన గడ్డీ తినలేక నాలిక తుప్పుపట్టిపోతూంది. రామచంద్రో! ఏమిటి చెప్మా ఆ స్వచ్ఛమైన ఆహారం! అరటి పండా? కాదు. మెంతులా? కాదు. కాఫీ పొడా? శ్రీరామచంద్రా! ఏమై ఉంటుంది? తోటకూరా? ఎగిరి గంతువేశాను.

"తెలిసింది. తోటకూర కాడ. అవునా?" అన్నాను ఉత్సాహంగా.

ఈసారి దెయ్యానికి నిజంగా కోపం వచ్చింది. నా భుజంనొక్కినట్టి, "నాయనా! నువ్వు తోట కూర తిని ఎన్నాళ్ళయింది?" అని అడిగింది. నా ఉత్సాహం చచ్చింది. "తోటకూరకి పూర్వం రుచి ఉందా? ఆ సనసత్వం ఉందా? గడ్డికన్న హీనం! కానీ ధర చూడు" అంది.

"కాడ బేడా!" అన్నాను. "ఎప్పుడో బాల నాగమ్మ సినిమా తీసే రోజుల్లో తిన్నట్టు జ్ఞాపకం. మా ఐశ్వర్యానికి తోడు తోటకూర కాడ కూడా కొనగలమా? ధరలు అలా ఉన్నాయి. అయితే యింతకూ తోటకూర కూడా కృత్రిమ ఎరువుమీదే పెరుగుతూం దంటావ్. అంతేనా?" అని అడిగాను.

"ఏడిసినట్టే ఉంది. మళ్ళీ మొదలుకు వచ్చావు. ఇంతసేపూ నేను మొత్తుకుంటున్నదే అది!" అంది దెయ్యం.

"అయితే నీ ప్రశ్నకు జవాబు చెప్పడం నా తరం కాదు. నువ్వే చెప్పి పుణ్యం కట్టుకోవాలి" అన్నాను.

దెయ్యం, "ఇంకా నీకు ఆరు గంటల వ్యవధి ఉంది. ఈలోపల ఆలోచించుకో. నేను నెడు తున్నాను" అంది ముందుకు నడుస్తూ.

నేను దెయ్యంతో, "ఒక్క విషయం మరి చావు. ఈ ప్రశ్నకు సమాధానం చెబితినా, అటు నాకు ఉద్యోగం దొరుకుతుంది, యిటు నీకు విముక్తి—అది ఉభయతారకం. లేదూ, నా మాట ఎలాగున్నా, నువ్వు యింకా కొంతకాలం ఊడని పట్టుకుని వేలాడాలి. అదీకాక, ఆ ఊడ సగం తెగి కూడా ఉంది. పోతే, కింద రోడ్డు అంతా గతుకులమయం" అన్నాను. దెయ్యం ఫక్కుమని నవ్వి వెనక్కు తిరిగింది.

"అవును. బాగా జ్ఞాపకం చేశావు. నీ అజ్ఞానానికి మధ్య నేను బాధ పడాలి అనవసరంగా. అయితే జాగ్రత్తగా విను. ఇప్పటివరకు కృత్రిమ ఎరువులకు, కల్తీలకు అతీతంగా ఉన్న ఆహార పదార్థం—తేగలు! ఇంకా తాటిచెట్లకు అమ్మోనియం సల్ఫేట్ వెయ్యడంలేదు. అవునా?" అన్నది దెయ్యం.

నిజమే! తేగలు! స్వచ్ఛమైన ఆహారం! ఈ మాత్రం తట్టనందుకు నామీద నాకే కోపం వచ్చింది. నాకు కొంచెం అనుమానం కూడా కలిగింది. దెయ్యంతో, "రేపు యింటర్వ్యూలో నిజంగా యీ ప్రశ్నే అడుగుతా రంటావ్?" అన్నాను.

దెయ్యం కొంచెం కోపంగా, "నా మాటలో నమ్మకం లేదన్నమాట. అయితే చూడు" అని కుడికాలు ఎత్తి, దాని కిందుగా ఎడం చేతిని పోనిచ్చి, వంగి, కుడిచెవి పట్టుకుంది. అది దెయ్యాలు ఒట్టువేసే పద్ధతి. అప్పటికి నాకు నమ్మకం కలిగింది.

ఇంతలో దెయ్యం చెట్ల సందుల గుండా చంద్రునివేపూ, నక్షత్రాలవేపూ చూసి, ఏదో లెక్కవేసి, "అబ్బో! చాలాసేపయింది. అసలే నా ఒంట్లో అంత బాగాలేదు. పోయి విశ్రాంతి తీసుకోవాలి. నీకోసం యింతసేపూ కూర్చోవలసి వచ్చింది. అయినా తెలియక అడుగుతాను, ఎప్పుడూ నువ్వు రెండో ఆట సినిమాకి వెడతావేమిటి! వెధవ అలవాటు! ఆరోగ్యం దెబ్బ తినదూ?" అని ప్రశ్నించింది.

తింటుం దన్నట్టు తల ఊపాను. "ఇకమీద జాగ్రత్తగా ఉంటాను" అన్నాను. దెయ్యం చిరునవ్వు నవ్వింది.

"ఇక ఉంటాను సుబ్బారావూ. నమస్తే!" అంది.

"చాలా కృతజ్ఞుణ్ణి. ఉంటాను. నమస్తే" అన్నాను. వెళ్ళి దెయ్యాన్ని కౌగలించుకొని వీడ్కోలు చెప్పాను. చూస్తుండగానే దెయ్యం జర్రున జారిపోయి ధూమాకారియై మర్రిపై కెగబాకింది.

నేను మెల్లిగా నడిచి ఇల్లు చేరుకున్నాను. తలుపు తీస్తూ మా మేనత్త ఒంటిగా నేను చెట్ల తోపుగుండా వచ్చినందుకు కోప పడింది. "అక్కడ దెయ్య ముందిరా బాబూ!" అని మొత్తుకొంది. నేను నవ్వాను!

నేను పడుకున్నానన్న మాటే గాని నాకు నిద్ర పట్టలేదు. జరిగినదంతా కలా, యథార్థమా. లేక నా మతి భ్రమణమా అన్న శంకతోనే సరిపోయింది. ఉదయమే లేచి, కాలకృత్యాలు తీర్చుకుని దైవధ్యానం చేసుకున్నాను. తరువాత



భిక్షుకి

చిత్రం—ఆర్. శేషగిరిరావు (కొంటెపెన్ను)

మా మేనత్త ఆశీర్వాదం పొంది, ఎనిమిది గంటలకు నేను ఇంటర్వ్యూకు వెళ్ళాను. చాలామంది అభ్యర్థులు వచ్చారు. ఎనిమిదిన్నర ఆ ప్రాంతాలకు నా వంతు వచ్చింది.

నేను అధికారి ఉండే గదిలోకి వెళ్ళి నమస్కారంచేసి నాకు చూపించిన కుర్చీలో టేబుల్‌కు ఎదురుగా కూర్చున్నాను. కంపెనీ యజమాని ఇంటర్వ్యూ చెయ్యడానికి ఎదురుగా కూర్చున్నాడు. ఆయన కూర్చున్న పద్ధతి నాలో కుతూహలాన్ని రేకెత్తించింది. ఆయన తన రెండు చేతుల్నీ కుర్చీ వెనుకగా పెట్టుకుని, కాళ్ళను చిత్రంగా కుర్చీ క్రిందకు పోనిచ్చి ఊగుతూ కూర్చున్నాడు. నేను చిత్రంగా చూశాను. ఆయన ఒక్క చిరునవ్వు నవ్వాడు. ఆ దరహాసరేఖలు సుపరిచితంగా కనబడ్డాయి. ఇంతలో యజమాని గడియారం చూసి, "చూడండి! మిస్టర్ సుబ్బారావ్! నాకు టైమవుతోంది. మిమ్మల్ని ఒకే ఒక ప్రశ్న అడుగుతాను. ఇంకా చాలామంది కేండిడేట్స్ ఉన్నారు. జాగ్రత్తగా వినండి. ఇంతవరకూ కృత్రిమ ఎరువులకు, కల్తీలకు అతీతంగా ఉన్న ఆహార పదార్థం పేరు చెప్పండి. రెండు నిమిషాలు టైం ఇస్తున్నాను" అన్నాడు.

నేను ఆశ్చర్యపోయాను. హఠాత్తుగా నాకు రాత్రి విషయం జ్ఞాపకం వచ్చింది—చెట్లతోపు, మర్రిచెట్టు, వెన్నెల, దెయ్యం, నేను—అయితే ఇది యథార్థమే నన్నమాట. నా ఆశ్చర్యానికి అంతులేకపోయింది.

"టైం అయిపో వచ్చింది. ఏమిటి మీ జవాబు" అని అడిగాడు యజమాని.

నేను హఠాత్తుగా ఈ లోకంలోకి వచ్చాను. "సరే. తేగలు" అన్నాను వినయంగా.

"కరెక్ట్. తెలివైన కుర్రాడివి! అయినా నీది కొంచెం నరాకు బుద్ధి అనుకుంటాను! మీరు రేపు పదవ తారీఖున చేరండి. ఇక మీరు వెళ్ళవచ్చు" అన్నా డాయన నవ్వుతూ, చేతులు కుర్చీ వెనుకగా ఆడిస్తూ.

వినయపూర్వకంగా నేను నమస్కారంచేసి బయటకు వచ్చాను. ఇదీ సంగతి! ★